
ఓల్డ్‌బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడు


లాలాపేట నుంచి ..


తార్నాకలో గణనాథుని పూజల్లో పాల్గొన్న డీసీపీ నర్సయ్య

భక్తి శ్రద్ధలతో ఊరేగింపు


ఎర్రగడ్డ శాంతి సంఘం ఆధ్వర్యంలో ..




చిలకలగూడ గణనాథుల వద్ద కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకులు

నిమజ్జన కోలాహలం


కారు డిక్కీలో ఇలా..


అడ్డగుట్ట: గణేశ్ లడ్డును వేలం పాటలో దక్కించుకున్న రాంపల్లి శ్రీకాంత్

గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

గౌరీ తనయుడికి భక్తజనం ఘన వీడ్కోలు పలికింది. 11 రోజుల పాటు విశేష పూజలందుకున్న ఏకదంతుడికి బై బై అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతలు, 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు హోరెత్తాయి. ప్రత్యేక వాహనంపై కొలువుదీరిన పార్వతీసుతుడు గంగమ్మ చెంతకు పయనమయ్యాడు. ఎటుచూసినా వినాయక నిమజ్జన కోలాహలమే కన్పిస్తోంది. శోభాయాత్ర ర్యాలీలు, స్వాగత వేదికల వద్దకు పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి గణనాథులను దర్శించుకున్నారు.

– సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్ జోన్ బృందం


జగద్గిరిగుట్ట శ్రీనివాసనగర్ నుంచి..


వాసవీ సేవా సమితి ఎర్రగడ్డ కమిటీ ఆధ్వర్యంలో..


చంద్రబాబునగర్‌లో లడ్డును రూ.61వేలకు దక్కించుకున్న భక్తుడు వంశీకృష్ణ, పవన్‌కుమార్


రెజిమెంటల్‌బజార్‌లో..


బోలక్‌పూర్ భవానీ యూత్ స్టార్స్ ఆధ్వర్యంలోని గణనాథుడు


వినాయక సాగర్‌కు తరలిస్తున్న ఓల్డ్ బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయకుడు



రాంగోపాల్‌పేట్: గణపతి దేవాలయ గణనాథుడి ఊరేగింపు


నిమజ్జన శోభాయాత్రలో వెల్లాల రామ్మోహన్.


మైలార్‌గడ్డ వద్ద గణనాథుడు


లాలాపేటలో.. శ్రీరామ్ శివకుమార్



చిలకలగూడ: నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

25 ఏళ్లుగా అన్నప్రసాద వితరణ


అన్నప్రసాద వితరణ చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ, అయ్యప్ప అసోషియేషన్ ప్రతినిధులు

చిలకలగూడ: సీతాఫల్‌మండికి చెందిన అయ్యప్ప అసోషియేషన్ ప్రతినిధులు గణనాథుని నిమజ్జనాన్ని పురస్కరించుకొని 25 ఏళ్లుగా క్రమం తప్పకుండా అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. మైలార్‌గడ్డ వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ సామల హేమ శనివారం ఉదయం ప్రారంభించారు. రెండున్నర దశాబ్దాలుగా ఏటా అన్నదాన చేపట్టిన నిర్వాహకులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో అయ్యప్ప అసోషియేషన్ ప్రతినిధులు కరాటే రాజు, గడ్డం అశోక్, నైవేద్యం సాయికుమార్, శైలేందర్, రాఘవేంద్ర, శ్రీనివాసగౌడ్, చిట్టీ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో రాంనగర్‌లోని చైతన్య యూత్ అసోసియేషన్‌కు లోకమాన్య యూనిటీ అవార్డును ప్రదానం చేసింది. శనివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం విన్ను ముదిరాజ్‌కు అవార్డును అందజేశారు.

బైరు మల్లయ్యకు నివాళి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సామాజిక న్యాయం కోసం పోరాడటమే బైరు మల్లయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కల్లుగీత సంఘం మాజీ అధ్యక్షులు బైరు మల్లయ్య వర్ధంతి సభలో వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. గీతా కార్మికులను చైతన్యం చేసి వారి హక్కుల పరిష్కారం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి మల్లయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న గొప్ప పోరాట యోధుడు మల్లయ్య అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మల్లేశం, ఆశయ్య, బాలకృష్ణ, రవీందర్, అంబాల నారాయణ గౌడ్,పాన్నం రాజయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం

బన్సీలాల్‌పేట్: గణేశ్ నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఈసారి తక్కువ సంఖ్యలో అంటే 15 క్రేన్లు మాత్రమే ఏర్పాటు చేశారు. సెంట్రల్ జోన్ పరిధిలో సర్ ఆర్థర్ కాటన్ విగ్రహం నుంచి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వరకు 12 క్రేన్లు కాగా, సికింద్రాబాద్ వైపు నుంచి వచ్చే విగ్రహాల కోసం చిల్డ్రన్స్ పార్కు ఏరియాలో 3 క్రేన్లు ఏర్పాటు చేశారు. అనేక చోట్ల పోలీసు బందోబస్తు, ట్యాంక్‌బండ్‌పై 36 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనోత్సవం ప్రశాంతంగా నిర్వహించడానికి వీలుగా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ వింగ్, ఇంటలీజెన్స్, ఎస్‌బీ, టాస్క్‌ఫోర్స్, సీసీఎస్, షీ టీమ్స్, క్యూఆర్‌టీ, పుష్‌పార్టీలు విశేషంగా శ్రమించారు.

- నిమజ్జనోత్సవాన్ని తిలకించడానికి నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు కుటుంబ సమేతంగా ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు.
- మహిళలు, యువతులను ఇబ్బంది పెట్టే జులాయిలు, పోకరీల ఆగడాలను కట్టించడానికి షీ టీమ్‌లు, మఫ్టీ పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.
- బాలాపూర్ వినాయక విగ్రహాన్ని సాయంత్రం 6.20 నిమిషాలకు ట్యాంక్‌బండ్‌పై 12వ నెంబర్ క్రేన్ ద్వారా సాగర్‌లో నిమజ్జనం చేశారు.
- సాయంత్రం 5గంటల వరకు హుస్సేన్‌సాగర్‌లో 870 గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనోత్సవం తిలకించడానికి వచ్చే ప్రజల, నిర్వాహకుల కోసం పెద్ద ఎత్తున టాయ్‌లెట్స్‌లను ఏర్పాటు చేశారు.
- నిమజ్జనోత్సవ తీరుతెన్నులను సిటీ పోలీసు అడిషినల్ కమిషనర్ విక్రమ్ సింగ్ పరిశీలించారు.

ట్యాంక్‌బండ్‌పై మెడికవర్ వైద్య శిబిరం

రాంగోపాల్‌పేట్: వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ట్యాంక్‌బండ్‌పై మెడికవర్ ఆస్పత్రి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. శనివారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. దీంతో అనారోగ్యం బారినపడిన పలువురు భక్తులు, సందర్శకులకు ప్రాథమిక చికిత్స అందించారు. అలాగే పలువురు ఆర్‌బీఎస్, బీపీ చెకప్‌లు చేయించుకున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ తాము వైద్య సేవలు అందిస్తున్నట్లు మార్కెటింగ్ హెడ్ చంద్రశేఖర్ తెలిపారు.


అందుబాటులో ఉన్న వైద్యులు, నర్సులు, సిబ్బంది

ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత

కాచిగూడ: ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్‌బోర్డు, ఆర్యవైశ్య హాస్టల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వేలూరు లింగయ్య గుప్త 101వ జయంతి వేడుకలను కాచిగూడలోని హాస్టల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలూరు లింగయ్య గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, స్కూల్ బ్యాగుల కిట్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. మనిషికి జన్మనిచ్చేది తల్లిదండ్రులు అయితే, సామాజిక జన్మనిచ్చేది గురువులు అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాను జ్ఞానసాధన కోసం మాత్రమే వినియోగించుకోవాలని, అనవసరమైన విషయాల్లో సమయం వృథా చేయకుండా, క్రీడలు, పుస్తక పఠనాన్ని సమన్వయం చేసుకుంటేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, వెంపటి మధు, హాస్టల్ అధ్యక్షుడు ఉప్పాల రాజశేఖర్, పబ్బతి రవి ప్రసన్న కుమార్, పొద్దుటూరి రాజేశ్వర్ రావు, కూర జయరాములు గుప్త, మ్యాడం దయాకర్ గుప్తా పాల్గొన్నారు.


స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్

నేడు చండీహోమం

సనత్‌నగర్: భాద్రపద మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా సనత్‌నగర్ హనుమాన్ దేవాలయం (సెవన్ టెంపుల్స్) ప్రాంగణంలోని శ్రీదుర్గామాత ఆలయంలో ఆదివారం 8 గంటలకు చండీహోమం జరుగుతుందని ఈఓ సత్యనారాయణనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే దత్తాత్రేయస్వామి ఆలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం, 9.30 గంటలకు దత్తహోమం జరుగుతాయని పేర్కొన్నారు.

నేటి మధ్యాహ్నం నుంచి ఆలయాల మూసివేత

సనత్‌నగర్: చంద్ర గ్రహణం సందర్భంగా హనుమాన్ దేవాలయం (సెవన్ టెంపుల్స్)ప్రాంగణంలోని అన్ని ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసివేస్తామని ఈఓ సత్యనారాయణనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం 7.30గంటల నుంచి దర్శనాలు, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు పునః ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. భక్తులు సహకరించాలని కోరారు.

కేంద్రమంత్రికి వినతి

కాచిగూడ: 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం బర్కత్‌పురలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి బీసీల సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి

చిక్కడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు శనివారం చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కయ్యు వెంకటేష్, శంకర్‌నాయక్, రవికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నా 10 వేల ఉద్యోగాలు భర్తీ చేయకపోగా గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు మేమే ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మీడియా ముందు కూడా అబద్దాలు ఆడటం సరికాదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్నాలో బాలకోటి రవికుమార్, శ్రీను, సంపత్, మధుగౌడ్ పాల్గొన్నారు.

333 కిలోల లడ్డూను రూ.100లకే..

సనత్‌నగర్: పదకొండు రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుడి లడ్డూ కోసం లక్షల్లో వేలంపాట నడుస్తుండగా, బల్కంపేటకు చెందిన సాక్షాత్‌గౌడ్ రూ.100లకే 333 కిలోల వినాయక లడ్డూ వరించింది. కొత్తపేటలోని శృంగేరీ కాలనీలో శ్రీఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో వినాయక లడ్డూ వేలం లాటరీ పద్ధతిలో నిర్వహించారు. లాటరీ టికెట్ రూ.100లుగా నిర్ణయించారు. ఈ లాటరీలో సాక్షాత్‌గౌడ్‌కు లడ్డూ దక్కింది. విశేష పూజలందుకున్న గణనాథుడి చేతుల్లో లడ్డూలను కైవసం చేసుకునేందుకు వేలంపాటల్లో పాల్గొని లక్షలు వెచ్చించేందుకైనా వెనుకాడారు. వినాయకుడి లడ్డూ అంటే అంత సెంటిమెంట్‌గా భావిస్తారు. అలాంటిది 333 కిలోల లడ్డూ కేవలం రూ.100లకే దక్కడంపై తనకు కలిగిన అదృష్టానికి సాక్షాత్‌గౌడ్ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.


లడ్డూను దక్కించుకున్న సాక్షాత్‌గౌడ్

ఉత్తరాదిమఠంలో పూజలు

కాచిగూడ: అనంత చతుర్దశి సందర్భంగా శనివారం కాచిగూడ లింగంపల్లిలోని ఉత్తరాదిమఠంలో మఠం పీఠాధిపతి మధ్వాచార్య సత్యాత్మ తీర్థ స్వామిజీ విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మఠంలోని వేంకటేశ్వర స్వామిని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ కె.గీతామూర్తి దర్శించుకని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మఠం ప్రతినిధులు పగడాల జయతీర్థాచార్, రాఘవేంద్రాచార్ జయమంగళ, అచార్యులు శ్రీశ్రీనివాస్ యాదగిర్కర్, శ్రీగురురాజ్, పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న గీతామూర్తి

ఆ భూములపై న్యాయ విచారణ చేయాలి

సీఎంకు బహిరంగ లేఖ ద్వారా డిమాండ్

లాలాపేట: అసైన్డ్, లిడ్ క్యాప్ భూముల అన్యాక్రాంతం, డిక్కీ(డీఐసీసీఐ) మోసాలపై న్యాయ విచారణకు కమిషన్ ఏర్పాటు చేయాలని ఆర్‌పీఐ(భీమ్‌రావ్ అంబేడ్కర్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం తార్నాకలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 20 లక్షల ఎకరాల దళిత పేదల అసైన్డ్ భూములు, వందల ఎకరాల్లో లీడ్ క్యాప్ భూములు తెలంగాణలో అన్యాక్రాంతమయ్యాయన్నారు. డిక్కీ పేరుతో దళిత దళారులు వేలకోట్ల రూపాయలను మింగేసారని ఆరోపించారు. వీటన్నింటిపై న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని సీఎంకు బహిరంగ లేఖ రాశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ సమక్షంలో విడుదల చేసిన పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్యాక్రాంతమైన అసైన్డ్, లీడ్ క్యాప్, పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామన్నారని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ లేఖ ద్వారా గుర్తు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజేఏసీ అధ్యక్షుడు బోయ శంకర్ తదితరులున్నారు.


బహిరంగ లేఖను చూపుతున్న రాష్ట్ర అధ్యక్షుడు డా. వినోద్‌కుమార్